ప్రేమించేవాళ్ళంటే 'మోజే' వుంటుంది అప్రేమిం చేది 'పరోక్షంగా' అజ్ఞాతంగావుంటే ఆమెకు తనను ప్రేమిస్తుంది 'ఈ వ్యక్తి' అని తెలియకుండా ఉంటే అతడు ఎవరై వుంటాడు అన్న కుతూహలం పెరుగుతుంది. అ త డి గు రిం చి మనస్సులో ఆలోచనలు పెరుగుతాయి తనకు తెలియకుండానే తాను అతడిని ప్రేమించడం మొదలు పెడుతుంది. ఇది సత్యం అనిపించింది వాసుకు।

అంతే। కలం, కాగితం తీసికొని రమణికి ఉత్తరం వ్రాయడం మొదలు పెట్టాడు.

* * *

కు మా రి ర మ ణి గా రి కి అ భా గ్యు డి నమస్కారములు.

కంగారుపడకండి రమణిగారు. మీకొచ్చే అసంఖ్యాకములైన ప్రేమలేఖల లాంటిది కాదిది. నాకు ప్రేమించడం చేతకాదు. అందుకే నేను అభాగ్యుడిని। 'నన్ను ప్రేమించు రమణి' అని అందుకే ఏడుకోవడం లేదు నేను.

'అయితే ఈ ఉత్తరం ఎందుకువ్రాశావ్ ? అని కసురుకుంటున్నావు కదూ।

రమణీ నాకు మిత్రులు లేరు. శత్రువులు లేరు. తోబుట్టువులు లేరు. బంధువులు లేరు, నా వాళ్ళు అని చెప్పుకో దగ్గ వాళ్ళు ఈ భూమి మీద నా కెవ్వరూ లేరు। అందుకే నేను నాకు ప్రేమంటే ఏమిటో తెలియదు అందుకే నాకు ప్రేమించడం చేతకాదు అందుకే నేను అభాగ్యుడిని।

విసిగిస్తున్నాను కదు రమణి। ఈ గొడవంతా నాకెందుకు చెప్పుతున్నాడు అనిపిస్తోంది కదూ,

మనుష్యుల మనస్సులు విచిత్రమైనవి. అవి ఎవ్వరి ప్రమేయం లేకుండానే తమకు నచ్చినవారిని ఎన్నుకుంటాయి. తమ సుఖ దుఃఖాలను గురించి వారికి చెప్పాలి అని తహ తహ లాడుతుంటాయి అలాంటి తపన, నన్ను ఈ ఉత్తరం వ్రాసేందుకు ప్రరేపించింది.

ఎడారులల్లో ఎండమావులుంటాయి అవి దప్పిక గొని వున్న జంతువులనే ఆకర్షిస్తాయి, నా పరిస్థితి అంతే. రమణి ప్రేమించడం చేతకాదు అన్న సంగతి నాకు తెలుసు। నన్ను మీరు ప్రేమించడం లేదన్న సంగతికూడ తెలుసు. అయినా మిమ్మలను తలంచకుండా ఉండలేకపోతున్నాను.

రమణి। కోరకూడని చిన్నకోరిక కోరుతున్నాను. కోపగించుకోవద్దు। నాలోని బాధలను, నా సుఖ దుఃఖాలను కనీసం నీకైనా ఉత్తరాలద్వారా తెలుపుకొనే అనుమతిని ప్రసాదించు నీవు ఆశీర్వదిస్తే చాలు. ప్రేమ చెమ్మలేక వాడిపోతున్న నా బ్రతుకులో అనురాగపు జల్లులు కురుస్తాయి. నే నెవ్వరినో తెలుసుకోవాలి అని మాత్రం ప్రయత్నించవద్దు వృధాశ్రమ అవుతుంది.

ఈ ఉత్తరం మూలంగా మీకు కోపంవస్తే కసితీరేవరకు నన్ను తిట్టుకొండి, (శపించండి వరవాలేదు) కాని బాధమాత్రం పడకండి,

నా వుత్తరాల మూలంగా మీకు బాధ కలుగుతుంది అంటే నేనీ జన్మలో మీకు వుత్తరం వ్రాయను. 'నాకు కోపం వచ్చింది' అని ఎలా తెలియజేయాలి? అంటున్నారు కదూ.

రేపు ఫస్టవర్ అవగానే క్లాస్ రూమ్‌లో నుండి బయటికి వెళ్ళుతూ 'చాక్‌పీస్'తో తలుపుపైన చిన్న గీత గీయండి చాలు। ఇక ఈ జన్మలో మీకు వుత్తరం వ్రాయను.

అభాగ్యుడు.

వాసు వుత్తరాన్నంత మరోమారు చదువుకొని సంతృప్తికరంగా నవ్వుకున్నాడు. తగినన్ని తపాల బిళ్లలతికించి పోస్టు చేశాడు.

* * *

వాసు క్లాస్‌లో కూర్చున్నాడే కాని అతడిధ్యాస పాఠంపైకి పోవడంలేదు. రమణి చేతిలోవున్న సుద్దముక్కపైపు జాలిగా చూస్తున్నాడు. ఆ సుద్ద ముక్క తలుపు పైన గీసే ఒక గీత తన తలరాతనే మార్చేస్తుందని అతనికి తెలుసు.

రమణికికూడ పాఠంపై ధ్యాసలేదు. ఆమెకళ్ళు అభాగ్యుడి కొరకు అన్వేషిస్తున్నాయి. ఆమె చేతిలోని సుద్దముక్క వేళ్ళతో ఆడుకుంటుంది.

ఫస్ట్ అవర్ అయిపోయింది। రమణి మిగత విద్యార్థులతో సహ కలిసి క్లాస్‌గది బయటికి వడిచింది. తలుపు ప్రక్కనుండే వెళ్ళింది.

వాసు కళ్ళు పెద్దవిగా చేసి ఒక క్షణం, కళ్ళు చిట్లించుకొని మరో క్షణం తలుపువైపు శ్రద్ధగా చూశాడు. ఎలాంటి గీతా కనిపించలే దతనికి.

'హమ్మయ్య' అనుకున్నాడువాసు. కొండెక్కినంత, రేసులో లక్ష గెలుచుకున్నంత సంతోష పడ్డాడు అతడు.

* * *

రమణీ—। నిన్ను ఏక వచనంతో సంబోధిస్తున్నందుకు నన్ను క్షమించు. నిన్ను అలా సంబోధించకుంటే నాకు సంతృప్తి ఉండదు.

రమణి నీవు నామొర ఆలకించేందుకు సుముఖముగా వున్నావని గ్రహించి ఆనందంతో నేనెంత ఉబ్బొంగి పోయానో నీకు తెలుసా। నా ఇరువై ఏళ్ళ జీవితంలో ఇంత సంతోషము ఇంతకు ముందెన్నడు పొందలేదంటే నమ్మవనుకుంటాను. పుట్టు గుడ్డివాడికి అకస్మాత్తుగా చూపువస్తే అతడెంత సంతోషిస్తాడో నీవు ఊహించగలవా?

'చనిపోయాడు' అనుకున్న భర్త ప్రాణాలతో తిరిగివస్తే ఆ యిల్లాలుపడే ఆనందాన్ని ఊహింతగలవా?

అలా నేనీ అంగీకారముతో నాకు కలిగిన ఆనందాన్ని నీవు అంచనా కట్టలేవు రమణి. నీవు చేసిన ఈమేలుకు కృతజ్ఞతలు ఎలా తెలుపుకోవాలో కూడ నాకు తెలియడంలేదు.

రమణి। మొన్న 'సూపర్‌బజారు'లో రెండు చేతులనిండా ప్యాకెట్లు పట్టుకొని మిగిలిపోయిన ప్యాకెట్లను మోయలేక నీవు అవస్థ పడుతుంటే — నేను నవ్వుకున్నాను. కోపం వచ్చిందికదూ రమణి నవ్వుతున్నానేగాని మనస్సులో రెట్టింపుబాధ పను ...

# జోహారు జోహారు బంగారు బంగ్లా!

— శ్రీమతి నంబూరి పరిపూర్ణ

జోహారు జోహారు — ఓ బంగ్లాదేశమా!
జోహారు జోహారు — బంగారు దేశమా!!
జగతి నీ చరితమ్ము — శాశ్వతమ్మగు సుమ్ము
ప్రగతికై సాగు నీ పోరాట కథనమ్ము
పరతంత్రబంధాలు త్రెంచుకొని నిలిచావు
జనతంత్ర జయభేరి మ్రోగించి గెలిచావు॥
శక్తి కాళికవోలె శతృవుల చెండాడి
ముక్తివాహినిగా — పాక్ ముష్కరుల ముంచేసి
యాహ్యాఖానుడి గుండెపై నాట్యమాడేవు
ఊహాకందని శౌర్యపటిమనే చూపేవు
భారతావనియంత పులకించె నినుజూచి
భరతప్రజ నీ కండదండయై నిలిచె
మానవత్వమే జయముగాంచి తీరును లెమ్ము
దానవత్వము భువిని దగ్ధమగుట నిజమ్ము॥

స్వర్గం!
నీరసస్వర్గం కాదు
ప్రేమస్వర్గం!!
ఏ కష్టమైన
ఏ నిర్ణయం
నాకు పరిష్కారమార్గం!

చాల బోర్ వేస్తుంది కదు రమణి. ఇప్పటికే మీ అమూల్యమైన టైమును చాలావరకు వృధా చేశాను. వచ్చే ఆదివారంవరకు అభాగ్యుడు సెలవు మరి.

వాసు పుత్తరాన్ని జాగ్రత్తగా పోస్టుచేసి అప్పుడే రూమ్‌కు వచ్చాడు. "వాసు నీకు టెలిగ్రామ్ వచ్చింది" అంటూ ఒక కవర్ అందించాడు రాజా!

ఆతృతగా టెలిగ్రామ్‌విప్పి చదివాను. 'స్టార్ట్ ఇమిడియట్లీ - అర్జంట్ సీ ది యుస్' క్రింద వాసు అన్నగారికి సంతకం.

"ఏదైనా సీరియస్?" అడిగాడు రాజా. "వెంటనే బయలుదేరి రమ్మన్నారు" అంటూ టెలిగ్రామ్ అతనికి అందించాడు.

* * *

బస్ కదిలేందుకు సిద్ధంగా వుంది. వాసుకు మాత్రం తన ప్రయత్నం మధ్యలో ఆగిపోవడం ఇష్టంలేదు.

రమణికి ఉత్తరాలు వ్రాయటం, ఆమెను గురించి తీవ్రంగా ఆలోచించటంమూలంగా ఆమెను పొందాలన్న అతని కోరిక వందరెట్లు పెరిగి అతనిని నిలువెల్లా ఆవరించింది.

'సంగతంతా రాజాకు చెప్పేయాలి' అనుకున్నాడు. బస్సు కదిలింది తన భావాలన్నింటిని మనస్సులోనే దాచుకొని రాజావైపు చెయ్యూపాడు వాసు.

* * *

కాలచక్రం గిర్రున పదిసార్లు తిరిగింది, వాసు తిరిగి రూమ్ చేరుకున్నాడు.

"ఎందుకు పిలిచారు" అడిగాడు రాజా.

"ఏదో ఆస్తి గొడవలెద్దు ఏమిటి ఈవారం విశేషాలు?" తిరిగి ప్రశ్నించాడు వాసు. అతడికి కావలసింది వారం విశేషాలు కావు రమణి విశేషాలు!

"చాలా వున్నాయి. నాకీ రోజు ఒక పార్టీ కూడా వుంది!" అన్నాడు రాజా ఉత్సాహంగా.

* * *

సమయం దాదాపు ఏడు దాటి ఉంటుంది వాసు, రాజా, 'సెమి డార్క్, ఎయిర్ కండిషన్స్' రెస్టారెంట్లో కూర్చుండి వున్నారు. వాళ్ళముందు బీర్‌తో నిండివున్న గ్లాసులున్నాయి.

"రాజా! ఎందుకురా ఈ పార్టీ" అడిగాడు వాసు బీర్ సిప్ చేస్తూ.

"ఫర్ ది హెల్త్ ఆఫ్ అభాగ్యుడు!" అంటూ మొదటి గుటక వేశాడు రాజా.

ఉలికి పడ్డాడు వాసు! విడికెలా తెలిసింది?

"ఎవర్రా ఆ అభాగ్యుడు?" కుతూహలంగా అడిగాడు వాసు.

రాజా ప్యాంట్ జేబులోనుండి ఒక ఉత్తరం తీసి వాసుకిచ్చాడు.

ప్రియమైన రాజాగారికి నమస్కారములు!"

"నిండు హృదయంతో నిన్ను క్షమాపణ కోరుకుంటున్నాను, క్షమిస్తావ్ కదూ!

రాజా! ఆ రోజు నిన్ను అపార్థం చేసికొని అసభ్యంగా ప్రవర్తించినందుకు నేను చాల బాధ పడుతున్నాను! నీ ప్రవర్తన నాలో పరివర్తన కలిగించింది. అందుకే నీకీ రోజు ఈ పుత్తరం వ్రాయకుండా వుండలేక పోతున్నాను.

నాకు 'ప్రేమ' అని చెప్పుకుతిరిగే వాళ్ళంటే అదోవిధమైన హేయభావం వుండేది. అయితే వారం వారం నీవద్దనుండి వచ్చే పుత్తరాలు నా గుండెలో ప్రేమాగ్నిని ప్రజ్వలింపజేశాయి. అందుకే ఈవారం రోజులనుండి నీ ప్రతికదలికను గమనిస్తూనే ఉన్నాను.

రాజా! ఎప్పుడు ఎందుకంత దిగులుగావుంటావ్? మాసినగడ్డం. ఎండిపోయిన పెదవులు, నిరాశ నిండిన కన్నులు! నీ హాండ్ సమ్ పర్సనాలిటీకి ఇవి తగనివి సుమా.

నీకెవ్వరు లేరనేకదూ నీదిగులు, నీవు అభాగ్యుడివి. అనేకదూ నీనిరాశ.

రాజా నీవు అభాగ్యుడివి కావు. నిన్ను పొందలేకపోతే నేనే అభాగ్యురాలి నౌతానన్న విషయం నా ఈవారం రోజుల పరిశీలనలో తేలిపోయింది.

నీవు అభాగ్యుడి పేర వ్రాసిన ఉత్తరాలు చదివి నామనస్సు నీకెప్పుడో అంకితమైపోయింది! అయితే ఎవ్వరీ అభాగ్యుడు అని అన్వేషణ మొదలు పెట్టాను. 'ఫిబ్రవరి ఇరవై తొమ్మిదవ తారీకున నా పుట్టినరోజు నాలుగు సంవత్సరాల కొకసారిగాని రాదీ శుభదినం' అని నీవు రాశావు. గుర్తుందా? దాని ఆధారంగా కాలేజీ ఫైల్‌లో 29 వ తారీఖున పుట్టినవారి గురించి ఆరా తీశాను. 'భాగ్యుడివి' నీవని తేలిపోయింది! ఎంత సింపుల్‌గా తేల్చేశానో చూశావా!

రాజా నీవు అభాగ్యుడివి కావు. నేను మాత్రం సౌభాగ్యశీలిని ఇక ముసుగులో గుద్దులాట మానేసి రేపొచ్చే శివరాత్రినాడు రామాలయం వద్ద కలుసుకో. మిగతా విషయాలు అక్కడే చర్చించుకుందాం వస్తావ్ కదూ.

ఇట్లు
నీ మనోహారి
రమణి

వాసు కళ్ళు చీకట్లు కమ్మాయి! ఎర్రగా నిప్పులో కాల్చిన గునపాన్ని ఎవరో నెమ్మదిగా గుండెలోకి గ్రుచ్చుతున్నట్లు అనుభూతి పొందుతున్నాడు. కంఠాగ్రము వరకు ముంచుకొచ్చింది దుఃఖము.

"కంగ్రాచ్యులేషన్స్ రాజా! అదృష్టవంతుడివి" అన్నాడు తనలో చెలరేగుతున్న తుఫానును పై మాత్రం బయటికి వ్యక్తం కానివ్వకుండా జాగ్రత్త పడుతూ.

"వాసు ఇంతవరకు అభాగ్యుడితో నాకు మేలే జరిగింది. పోతే అతడు ఇకముందు వ్రాసే ఉత్తరాలతో నాకు కీడు కలుగుతుందని భయంగావుంది".

"అభాగ్యుడు - దౌర్భాగ్యుడై పోయాడు! ఇక వాడి గురించిన దిగులు నా కవసరంలేదు" నవ్వు కాదు! ఏడుపూ కాదు!! అలాంటిదేదో ముఖంపై వ్యక్తంచేస్తూ చెప్పాడు వాసు.

'మీరు కలిసి తిరగడం చూసి వాడిపాటికి తనే ప్రయత్నం విరమించుకొని వుంటాడు. ఇక నీవా దౌర్భాగ్యుడిని మర్చిపో! ఐ విష్ యు ఆల్ ది బెస్ట్"

గాస్‌లోని బీర్ అంతా గుక్కపట్టకుండ గడగడ త్రాగేశాడు వాసు.

ఫలితం చెడలేదు! ఇహం దక్కలేదు!!


అదృష్టదేవతను వరిస్తున్నాను అనుకున్నవాడు నిర్భాగ్యుడైయాడు. అభాగ్యుడిని అని కుమిలి పోయినవాడు అదృష్టవంతుడైయాడు.

ఇంతేనండి ఈ జీవితం తిరిగే రంగులరాట్నం
(ఆధారం:. అందే గోపాలకృష్ణమూర్తిగారి "సుందరి శ్రేమోభిలాషి.")

*

సంక్రాంతి ముగ్గు

"పగాలపళ్ళెరము"



గొట్టిపాటి లీలావతి, అనంతపురం